ప్రతి సచివాలయ పరిధిలో ఒక పరిశ్రమను నెలకొల్పాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఒక కొత్త యూనిట్ (పరిశ్రమ) నెలకొల్పేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గ్రామం-ఒక పారిశ్రామికవేత్తలో భాగంగా జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి ఒక పారిశ్రామిక వేత్త వచ్చేలా లక్ష్యాలను నిర్దేశించుకొని, ఈ ఏడాది 2,100 యూనిట్లు నెలకొల్పాలన్నారు. ఇందుకు సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సంబంధిత శాఖలైన మార్కెటింగ్, ఆం.ప్ర.నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎల్.డి.ఎం తదితర శాఖలను సమన్వయం చేసుకుంటూ 2,100 యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే వివిధ యూనిట్లను స్థాపించి విజయం సాధించిన వారి విజయగాథలను గ్రామస్థాయిలో ప్రదర్శించి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ పార్కులు త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. జిల్లా విశ్లేషణ నివేదికలో ఎటువంటి ఖాళీలు లేకుండా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమల వివరాలతో పాటు అనుకూలమైన పరిశ్రమల వివరాలు, మూతపడిన పరిశ్రమలు తదితర వివరాలు సేకరించాలని అన్నారు. ముఖ్యంగా మండలంలో ఏ రంగానికి చెందిన పరిశ్రమలు అధికంగా ఉన్నాయో తెలియజేయాలని, మూతపడిన పరిశ్రమలు మరలా తెరచేందుకు గల అవకాశాలను అన్వేషించాలని కలెక్టర్ వివరించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో అధికారులు ప్రగతిని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ తాగునీటి సమస్యపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ ప్రజలకు పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్యపై కలెక్టర్ దృష్టిసారించాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ ప్రభాకర రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ మర్యాదపూర్వకముగా కలుసుకొని పుష్ప గుచ్చాన్ని అందజేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ తాగునీటి సమస్య వేధిస్తోందన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య వేధిస్తోందన్నారు. చినుకుపడితే మెయిన్ రోడ్డు చెరువు అవుతుందన్నారు. పార్వతీపురం తో పాటు జిల్లాలో ఉన్న కోట్లాది రూపాయలు విలువైన చెరువులు, గెడ్డలు తదితర సాగునీటి వనరులతో పాటు ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి అన్నారు. కబ్జాలు తొలగించాలన్నారు. చెరువు పక్కన ఉన్న జీరాయితి పొలాల సర్వే నెంబర్లు వేసి చెరువు స్థలాలను రిజిస్టర్ చేస్తున్నారన్నారు. జిల్లాను వేధిస్తున్న భూ సమస్యలు, రెవిన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. పార్వతీపురం ఐటీడీఏ దాదాపు క్షణస్థితికి చేరుకుందన్నారు. ఐటీడీఏ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గిరిజనులకు విద్య, వైద్యం, తాగు, సాగునీరు రోడ్డు సదుపాయం కల్పించి, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పరిస్థితి గృహాల్లో మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. గ్రామీణ రహదారులు, రోడ్లు గోతుల మయమయ్యాయన్నారు. విద్యార్థుల మరణాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే జిల్లా పాలనపై దృష్టి సారించి గాడిలో పెట్టాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి



విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేసి సమస్యలు వివరించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రత్యేకంగా కలిసారు. ఈసందర్భంగా దీర్ఘకాలిక సమస్యలు గా ఉన్న అంశాలను వివరించారు. భద్రగిరి ఆసుపత్రిలో 100 పడకల ఏర్పాటుకు నిధులు మంజూరు, కురుపాం జెఎన్టియు గిరిజన ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేసి 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని , గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని , కొమరాడ మండలం లోని వాసిరెడ్డి కృష్ణ మూర్తి నాయుడు జంఝావతి రిజర్వాయిర్ ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని, గుమ్మలక్ష్మీపురం మండలంలో చిన్న తరహా జీడీ పిక్కల పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జగదీశ్వరి తెలిపారు.

సమష్టి కృషితోనే స్వచ్ఛ పార్వతీపురం సాధ్యం

జిల్లా కలెక్టర్ డా. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-బెలగాం : జిల్లాలోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారుల సమష్టి కృషితోనే స్వచ్ఛ పార్వతీపురం సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం బెలగాంలోని చర్చివీధిలో గల మునిసిపల్ పార్కు వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ పార్వతీపురం కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, మొక్కలను నాటి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పార్వతీపురం ఒక్క రోజు కార్యక్రమంతో సరిపోదని, ఇది అలవాటుగా మారాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ తమ ఇంటి పరిసరాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలను పరిశుభ్రంగా ఉంచినపుడే స్వచ్ఛ పార్వతీపురం సాధ్యం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాసరాజు, జిల్లా అధికారులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

విశాలాంధ్ర-పాలకొండ : స్థానికశాఖా గ్రంథాలయంలో శనివారం సాయంత్రం పాలకొండలో ఇంటర్మీడియట్ 1987 సంవత్సరం చదివిన, విద్యార్థులు పలు అంశాలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను బహుకరించారు. వీటిలో రాజ్యాంగం నుంచి చట్టాల వరకు అలాగే పలు రకాల నవలలు ధ్యానాంగాలు, వ్యాసాంగాలు పలువురు దేశ నాయకులు జీవిత చరిత్ర పుస్తకాలు కవితలు రచన వ్యాసాలు ఆధ్యాత్మిక పుస్తకాలను లైబ్రేరియన్ బబ్బురు గణేష్‌బాబుకు అందజేశారు. వాటితోపాటు పుస్తకాల స్టాండ్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండపాక రామ్‌గోపాల్, టి.ఉమామహేశ్వరరావు, సాహిని మల్లికార్జున పట్నాయక్, పైల శశిధర్, బలివాడ శ్రీధర్‌తో పాటు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ప్రత్యేక మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు ఏరియా ఆసుపత్రిలో శనివారం మహిళలకు ప్రత్యేక మెగా మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఎన్‌సీడీ స్క్రీనింగ్, కేన్సర్, రక్తహీనత, మధుమేహం, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముందుగా వైద్యులు అందరూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం సంబంధిత శాఖల వారందరూ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్‌ను స్థానిక నాయకులు, మహిళలు సందర్శించి స్టాల్‌లో ప్రదర్శించిన పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా రోగులు పాల్గొని మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారని సూపరింటెండెంట్ డా.మీనాక్షి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇంచార్జి ఎంపిడిఓ కుమార్ వర్మ తెలిపారు. గ్రామాల్లో చెత్తను తొలగించడంతోపాటు, పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. 35 గ్రామ పంచాయతీలలో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించామన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్దలు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు అర్హులైన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాచిపెంట మండలం పి. కోనవలస గిరిజన బాలికల గురుకుల కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, జూవాలజీ, కురుపాం బాలికల కళాశాలలో ఇంగ్లీష్, ఫిజిక్స్, భద్రగిరి బాలుర గురుకుల కళాశాలలో ఎకనామిక్స్, సీతానగరం మండలం జోగిపేట ఎస్‌ఓఈ లో తెలుగు, పి. కోనవలస బాలుర కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టులకు అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆ పోస్టులు అర్హులైన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువత రావాలని కోరారు.

సూరమ్మపేటలో సుమోటో కులధ్రువీకరణ పత్రాలు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సూరమ్మపేట గ్రామపంచాయతీలో శనివారం నాడు డిప్యూటీ తహసిల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సుమోటో కులధృవీకరణ పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. రైతులు సమావేశంలో రెవెన్యూ పరమైన సమస్యలను తెలియజేయగా వాటిని నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో వి ఆర్ ఓ, సర్పంచ్ దొర, గ్రామపెద్దలు తాన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి దసరా సెలవులు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : 22 నుంచి ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో గుమ్మలక్ష్మీపురం మండలంలోని చదువుతున్న విద్యార్థులు శనివారం తల్లిదండ్రులతో కలిసి తమ గ్రామాలకు వెళ్లారు. భద్రగిరి పి.టి.జి, ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు సమీప గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఇంటికి పయనమయ్యారు. వందలాది మంది విద్యార్థులు ఒక్కసారిగా ఆటోలు, బస్సులు ఎక్కడంతో కిక్కిరిశాయి. పాఠశాలల నిర్మానుష్యంగా మారాయి.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-వీరఘట్టం : పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం పట్టణ పరిధిలో వట్టి గెడ్డలో గుర్తు తెలియన్ని మృతదేహం శనివారం లభ్యమయ్యింది స్థానికులు పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీస్ వారు మృతదేహాన్ని పరిశీలన చేసి మృతదేహాన్ని బయటకు తీయించారు. అనుమానా స్పదంగా కేసు నమోదు చేసినట్లు పోలీస్ వారు తెలిపారు.

ఆదివాసి నిరుద్యోగులను అక్రమ అరెస్టులు చేయడం దారుణం

విశాలాంధ్ర-హుకుంపేట : మెగా డిఎస్‌సిలో ఆదివాసీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు మినహించాలని, వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శాంతియుతంగా మన్యం జిల్లా సాలూరులోని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లిన ఆదివాసి నిరుద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దారుణమని, వారిని తక్షణమే విడుదల చేయాలని, ఆది వాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు తాపుల కృష్ణారావు, కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావే శాలు జరుతున్న నేపథ్యంలో ఆది వాసులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వంద శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని మెగా డీఎస్సి నుండి ఆదివాసీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు మినహించి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గిరిజన నిరుద్యోగులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఐటీడీఏ పీవో శుభం నొక్వాల్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో చింతూరు ఐటీడీఏ పీవో శుభంనొక్వాల్ శనివారం పర్యటించారు. మండలంలోని వడ్డీ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ గ్రామాన్నీ సందర్శించి అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ కాలనీ ప్రజలు వివిధ సమస్యలు ప్రాజెక్టు అధికారి వారికి తెలియజేశారు ముఖ్యంగా బీసీ కాలనీకి సంబంధించిన పోలవరం ప్రాజెక్టు నష్ట పరిహారానికి సంబంధించిన స్ట్రక్చర్ వేల్యూ నోటీసులు ఇచ్చి సమస్యను త్వరగా పరిష్కరించాలని కాలనీ ప్రజలు ప్రాజెక్ట్ అధికారి వారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన ప్రాజెక్టు అధికారి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి నరసమ్మ వైఎస్ఆర్సిపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ ఉపసర్పంచ్ కోట్ల శ్రీనివాస్ వార్డు సభ్యులు ప్రసన్న శంకర్ శ్రీను, ఏసుబాబు పులివెందుల శివ పలివెల నాగేశ్వరరావు, బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రపాలెంలో పచ్చదనం వైపు అడుగులు

వాతావరణ కాలుష్య నిర్మూలనకు పచ్చదనం అవసరం

విశాలాంధ్ర-కొయ్యూరు: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాజేంద్రపాలెం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పీటా సింహాచలం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పీటా సింహాచలం మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని తప్పనిసరిగా కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, కార్యదర్శి మౌనిక కమల, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని పూలుగుడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం స్మార్ట్ లక్కీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎం.డి.కృపా సింధు ఆచార్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా స్ఫూర్తి కూడా కలిగి ఉండాలని చెప్పారు. జాతీయ రాష్ట్రీయ స్థాయి క్రీడాకారులు అందరు కూడా గ్రామస్థాయి పాఠశాలల నుంచి వచ్చిన వాళ్లే అని చెప్పారు. విద్యార్థులకు క్రీడ స్ఫూర్తి పెంపొందించడానికి మా సంస్థ ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. సుమారు 10 పాఠశాల విద్యార్థులకు క్రీడకిట్లు పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విష్ణు, పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమేష్ పట్నాయక్, పిఆర్‌టియు జిల్లా సెక్రెటరీ అప్పలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ బలరాం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ సందర్శన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డీఎంహెచ్వో విశ్వేశ్వర నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర రికార్డులను తనిఖీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో రోగులకు వైద్యం అందించాలని వైద్య అధికారికి సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికారి రాంబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని విరమించుకోవాలి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల దేవ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని కండ్రుం పంచాయితీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం విరమించుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించ తలపెట్టిన పోతుర్ బంగ్లా గడ్డలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, జిల్లా నాయకులు సురేష్ కుమార్, సూర్యనారాయణ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలదేవ్ మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం కంకర కత్ర గడ్డలో గతంలో విద్యుత్ ప్రాజెక్టు కోసం సర్వేలు చేశారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నవయుగ, ఆ దాని బడ కార్పొరేట్ కంపెనీలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30 కేంద్రాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకొని జీవో నెంబర్ 51 జారీ చేసిందని చెప్పారు. కంకర కత్ర గడ్డలో హైడ్రో పవర్ ప్రాజెక్టు డ్యాం నిర్మాణం చేపడితే ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో ఉన్న అనేక గ్రామాలతో పాటు 1156 కుటుంబాలు 5000 మంది జనాభా 3 వేల ఎకరాల జిరాయితి భూములు వేల ఎకరాల అటవీ భూములు కాఫీ, మిరియాల తోటలు ఔషధ మొక్కలు, వన్యప్రాణులు జల సమాధి అవుతుందని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిబిఈటిగా మాడగడ వ్యూ పాయింట్ అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత
- అటవీశాఖ అధికారి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర ఊటీ అరకు లోయలో మేఘాల కొండగా ప్రసిద్ధి చెందిన మాడగడ వ్యూ పాయింట్‌ను సిబిఈటిగా అభివృద్ధి చేయడానికి అటవీ శాఖ అన్ని చర్యలు తీసుకుందని అరకు లోయ ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.కోటేశ్వరరావు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడగడ వ్యూ పాయింట్ ఎంతో ప్రాచుర్యం పొందిందని దీంతో అన్ని విధాలుగా మాడగడ వ్యూ పాయింట్‌ను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు దీనికి 25 లక్షల రూపాయలు కూడా మంజూరు అయ్యాయని ఆయన తెలియజేశారు. మాడగడ వ్యూ పాయింట్ రిజర్వే ఫారెస్ట్ ఏరియా కావడంతో ఈ ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తే అన్ని విధాలుగా గిరిజనులకు ఆదాయంతో పాటు అటవీ శాఖకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యంగా కమ్యూనిటీ బెస్ట్ ఈకో టూరిజంగా అభివృద్ధి పరచాలని సంకల్పం తోనే పనులు ప్రారంభించామన్నారు. మాడగడ వ్యూ పాయింట్ 1993 నుండి పకనగుడ వన సంరక్షణ సమితి పరిధిలో ఉందని అయినప్పటికీ మాడగడ కమ్యూనిటీ వాసులను కూడా భాగస్వామ్యం చేసి ఆ రెండు గ్రామాలు చెందిన వారితో ఎకో డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు .ఈ కమిటీలో ఎనిమిది మంది పురుషులు ఏడుగురు మహిళలు ఉంటారని వారి ద్వారా వ్యూ పాయింట్ వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ వ్యూ పాయింట్ వద్ద ప్రధానంగా మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తు సందర్శకులు సేద తీరడానికి కాగోడాలు, కనీస అవసరాలు తీర్చుకునేందుకు టాయిలెట్స్, మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆనందంగా తిరిగి వెళ్లాలనేదే తమ సంకల్పం అన్నారు. ప్రస్తుతం వ్యూ పాయింట్ వద్ద వివిధ స్టాల్లు ఎక్కువ కావడం వలన పర్యటకులు వేసే చెత్తాచెదారాలతో పర్యవరణానికి భంగం కలుగుతుందని ఆయన అన్నారు. దీని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉపాధి పొందుతున్న పకనగుడ,మాడగడ గ్రామాలకు చెందిన గిరిజన వ్యాపారులకు రెండు స్టాల్స్ ఏర్పాటు చేసి వారికి అప్పగించి ఆ స్టాల్స్ వద్దే అందరూ కలిసి వ్యాపారాలు చేసుకుని వచ్చిన ఆదాయాన్ని కొంత శాతం అభివృద్ధి నిమిత్తం అటవీ శాఖకు కేటాయించి మిగిలిన ఆదాయాన్ని వారంతా సరి సమానంగా పంచుకునే విధంగా ప్రణాళికాలు రూపొందించామని దీనిపై చర్చలు కొనసాగుతున్నా యని ఆయన తెలియజేశారు. ఈ ప్రక్రియ కోసమే శనివారం ఉదయం మాడగడ వ్యూ పాయింట్ సందర్శించి అక్కడ ఉపాధి పొందుతున్న పకనగుడ, మాడగడ ప్రజలతో మాట్లాడడం జరిగిందన్నారు. దీనిపై వారం రోజుల్లో ఒక పూర్తిస్థాయిలో ఒక విధానం కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్నారు. మాడగడ వ్యూ పాయింట్ వద్ద జరిగే అభివృద్ధి కార్యక్రమాలు అన్ని అటవీ శాఖ చట్టాలు నిబంధనలకు అనుసరించి అటవీ శాఖ సెక్షన్లు ప్రకారం ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. 1963లో వచ్చిన రిజర్వు ఫారెస్ట్ చట్టంలో ఉన్న రూల్స్ ఆధారంగానే ఏజెన్సీ ప్రాంత రిజర్వే ఫారెస్ట్ ఏరియాల్లో నిబంధనలు కొనసాగుతూ వస్తున్నయన్నారు.

సర్పంచ్ చొరవతో సమస్యకు పరిష్కారం

విద్యార్థులకు సమకూరిన అదనపు గది

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి పంచాయతీ గడప రాయి గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో చదువుకోవడానికి, భోజనం చేయడానికి అదనపు గదులు లేక విద్యార్థులు పడుతున్న అవస్థలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వసుపరి సామ్యూల్ స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత దృష్టికి తీసుకురావడంతో ఆమె ప్రత్యేక చొరవ చూపి తన సొంత నిధులతో పాఠశాలకు అదనపు గది నిర్మాణానికి చొరవ చూపడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు పేరిట విద్యాలయాలను దేవాలయాలుగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అనివార్య కారణాల వలన అక్కడక్కడ కొన్ని పాఠశాలలకు అదనపు గదులు సమకూరకపోవడం వలన ఇబ్బందులు ఉన్నాయని, పంచాయతీ పరిధిలో గడపురాయి గ్రామంలో ఉన్న ఈ సమస్యను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన దృష్టికి తీసుకురావడంతో సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు సర్పంచ్ పుష్పలతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అడ్డతీగల : పంచాయతీ అనిగేరు గ్రామానికి చెందిన ముళ్ల పాపయమ్మ కిరాణా షాప్‌లో అగ్నిప్రమాదం సంభవించి నష్టం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న అడ్డతీగల గ్రామ సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వైస్ సర్పంచి ముప్పన శెట్టి శ్రీను, ఎంపీటీసీ వడ్లమూరి రత్నం, అనిగేరు నెంబరు అమ్మోజి, రెవిన్యూ సిబ్బందిలో విఆర్ఓ, సచివాలయం సెక్రటరీ కోసూరి నాగమణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వైస్ సర్పంచి ముప్పన శెట్టి శ్రీను బాధితురాలికి ఆర్థిక సహాయంగా రూ.5,000 నగదు మరియు 25 కిలోల బియ్యం సంచి అందజేశారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 21, సెప్టెంబరు 2025

సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, ఎటపాక గ్రామ పంచాయతీలోని గంగారం గ్రామంలో ఈరోజు సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత, ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి, మన చుట్టూ ఉన్న పరిసరాలు కాలుష్యరాహితంగా మారాలంటే, మొక్కలను పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి, మండల ఏఓ దుర్గా రమేష్, సచివాలయ సిబ్బంది పలకాల శ్రీకాంత్, కంగాల నాగేంద్ర, ముగ్రంసాగర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

బాలారం గ్రామాన్ని గొలుగొండ మండలంలో విలీనం చేయండి

విశాలాంధ్ర-కొయ్యూరు : మండల మార్పు గురించి కొంత మంది గిరిజనులు సోదరులు అపోహలు పడుతున్నారు. అని బంటు నాగేశ్వరరావు(బుజ్జి) అన్నారు కొయ్యూరు మండలం బాలారం గ్రామాన్ని గొలుగొండ మండలంలో విలీనం చేయటం వలన మన గిరిజనులు సోదరులకు ఏవిధంగా నష్టం జరగదన్నారు. గిరిజనేతరులు గత 45 సంవత్సరాలుగా (సుమారుగా 1979 అక్టోబర్) నుండి గిరిజన మండలమైన కొయ్యూరు లో ఉండటం వలన ప్రభుత్వం ద్వారా ఏవిధమైన లబ్ధి పొందట లేదన్నారు. అలాగే వీరికి వ్యవసాయానికి విత్తనములు, రైతు భరోసా, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం, బ్యాంకుల నుండి రుణములు పొందుటకు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడు వరకు గిరిజనేతరులు వలన మన గిరిజనుల సోదరులకు ఏవిధంగా ఇబ్బంది కలగలేదు. కావున బాలారం గ్రామాన్ని గొలుగొండ మండలంలో కలుపుటకు మాకు ఏవిధంగా అభ్యంతరం లేదన్నారు.

22 నుండి సంబర పోలమాంబ శరన్న నవరాత్రులు మహోత్సవములు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం అనగా తే 22-09-2025 ది నుండి తే 02-10-2025ది గురువారం వరకు శరన్నవరాత్రి మహెూత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ దసరా ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగును. శ్రీఅమ్మవారికి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు విశేష హెూమములు నిర్వహించ బడును. కావున భక్తులందరూ శరన్నవరాత్రి మహెూత్సవంలలో ప్రతిరోజు పాల్గొని శ్రీ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తరించ కార్యనిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు కోరుతున్నారు.

ఫ్యాప్టో పోరు బాట పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : బలిజిపేట మండలం అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫ్యాప్టో రాష్ట్ర బాధ్యులు పువ్వల ధనంజయరావు ఆధ్వర్యంలో ఫ్యాప్టో పోరు బాట పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మండల ఫ్యాప్టో బాధ్యులు జి.నర్సం నాయుడు జి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పీస్ ఆన్ కాంటెస్ట్ నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పార్వతీపురంలోగల వివిధ పాఠశాలల విద్యార్థులకు పీస్ ఆన్ కాంటెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చింతల చలపతిరావు, కార్యదర్శి వెంకటనాయుడు తెలిపారు. ఈపోటీలో పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : పడాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి సీతంపేట సచివాలయంలో అధికారులతో కలసి పాల్గొని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెబుతూ మొక్కలు నాటి అందరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ బి బి మిస్రో, సెక్రటరీ రామకృష్ణ, జనార్ధన్, అధికారులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగపరుచుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్వస్థనారి స్వశక్తి పరివార్ ద్వారా వైద్య సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగవరచు కోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి అన్నారు. బందలిప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల నర్సిపురం-2 ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.సాస ప్రోగ్రాంలో భాగంగా ప్రాథమిక ఒక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు.స్వస్థనారి స్వశక్తి పరిహారం కార్యక్రమంలో భాగంగా 14రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎన్సిడి సర్వే, అన్ని రకాల రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని సూచించారు. గర్భిణీలలో ఎనీమియా కేసులు తగ్గుటకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి తగు సూచనలు సలాహాలు ఇచ్చారు.

ప్లాస్టిక్ తరిమేద్దాం పర్యావరణం కాపాడదాం

దేవకోటి వెంకట నాయుడు

విశాలాంధ్ర-కొమరాద : ప్లాస్టిక్ పోరాటం వల్ల పర్యావరణానికి చాలా ప్రమాదకగలమని విక్రంపురం ఎంపీటీసీ సభ్యులు దేవకోటి వెంకటనాయుడు ఆధ్వర్యంలో విక్రంపురం గ్రామంలో స్వర్ణాంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీటీ సభ్యులు వెంకట్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి ఆదేశాల ప్రకారం కార్యక్రమం నిర్వహిస్తున్నమని ప్లాస్టిక్ వాడటం వల్ల భవిష్యత్తులో చాలా ప్రమాదం ఎదురవుతుందని అందుకే ముందుగానే మన పర్యావరణానికి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని చాలా ప్రమాదకరమని అలాగేదుకాణాల్లో ప్లాస్టిక్ వాడకూడదని అవగాహన కల్పించారు పర్యావరణం బాగుండాలి అంటే మన చుట్టుపక్కల మొక్కలు నాటాలని అప్పుడే పర్యావరణం కాలుష్యాన్ని తరిమికొడతదని ఆయన అన్నారు అనంతరం పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అధికారి సురేష్ వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సాసా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మణరావు

విశాలాంధ్ర-పార్వతీపురం : శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (సాసా) కార్యక్రమం ద్వారా జిల్లా అధికారులు పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కల నాటే కార్యక్రమాలను కూడా నిర్వహించారు. జిల్లాలోజరిగే కార్యక్రమాల్లో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్యాలను నెరవేర్చడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతిస్తూ ప్రతి మూడవశనివారం రాష్ట్రమంతా కార్యక్రమాన్ని దిగ్విజయముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచి ఆరోగ్యమైన సమాజం ఏర్పాటు చేయాలంటే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధించడానికి అందరం కంకణం కట్టుకోవాలన్నారు. జిల్లా అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీతానగరం మండలంలో జరిగిన సాసా కార్యక్రమంలో కూడా డైరెక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో... స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాసా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి... స్వచ్ఛాంధ్రలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో భాగస్వామ్యం అవుతూ పరిశరాల్లో శతశాతం పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర అవగాహన ర్యాలీ విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా మెయిన్ రోడ్డు మానవహారం చేపట్టారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చిత్తశుద్ధితో పంచాయతీ సిబ్బంది నిర్వహించాలని ,ప్రజలు తమ పరిశరాలు పరిశుభ్రంగా ఉంచుకునే నైతిక బాధ్యత తో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ సంకల్పం లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎఎంసి చైర్మన్ కె.కళావతి, మండల తేదేపా కన్వీనర్ కెవి కొండయ్య, జనసేన ఇన్చార్జి కె.మల్లేశ్వరరావు, ఐసిడిఎస్, పోలీసు శాఖ అధికారులు, ఈఓఆర్డీ జి.రమేష్ బాబు, ఉపాధి ఎపిఓ బావాజీ, వెలుగు ఎపిఎం వెంకట్, ఎఓ నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

వినూత్న బోధనా పద్ధతులు అమలుచేయండి

ఎంఈఓ-1 సామల సింహాచలం

విశాలాంధ్ర-బలిజిపేట : పాఠశాలల్లో వినూత్న బోధనా పద్ధతులు అమలు చేయాలని బలిజిపేట ఎంఈఓ-1 సామల సింహాచలం అన్నారు. శనివారం బలిజిపేట క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ క్లస్టర్ కాంప్లెక్స్‌లో చర్చించిన అంశాలను అవగాహన చేసుకుని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. విద్యా బోధనలో నూతన అంశాలను జోడించి, వినూత్న బోధనా విధానాల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి పరచాలని సూచించారు. అకడమిక్ క్యాలెండర్‌లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందనే భరోసా కల్పించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మండలం నుండి స్టేట్ రిసోర్స్ పర్సన్స్‌గా ఎంపికైన బి వెంకటరమణ, బొత్స గణేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎంవి వెంకటనాయుడు, రిసోర్స్ టీచర్స్ బి వెంకట రమణ, బొత్స గణేష్, సీఆర్పీలు సాంబశివరావు సుభాషిణి తో పాటు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

విశాలాంధ్ర-పాలకొండ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 ప్రక్రియ వలన రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేకరులు మరియు కక్షిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పైన మరియు రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం వారు చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమమునకు మద్దతుగా శనివారం కూడా రెండు రోజులు ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఎలాంటి లావాదేవీలు అనగా ఈసీ మార్కెట్ వ్యాల్యూ నకలుకాపీ రిజిస్ట్రేషన్ మొదలగునవి చేయకూడదు అని రాష్ట్రవ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమమును రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం నిర్ణయించింది ఈ మేరకు పాలకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ శ్రీరామ్మూర్తికి పాలకొండ దస్తావేజు లేకర్ల సంఘం వినతి పత్రం ఇచ్చారు మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు,ఈ కార్యక్రమంలో కె రాంప్రసాద్ ఆర్ పవన్ కుమార్ ఆర్ రవి కిషోర్ వి రమేష్ డి రాజేష్ డి సాయికుమార్ ఏ.శంకర్రావు కుమార్ వై.కిరణ్‌కుమార్ వైయస్సార్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

దోబూచులాడుతున్న శబరి గోదావరి వరదలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం. : మండలంలో శబరి గోదావరి నదులు రెండు నెలలుగా నాలుగు దపాలుగా పొంగి ప్రవహిస్తుండటంతో ప్రస్తుతం భద్రాచలం వద్ద సుమారు 38 అడుగుల వరకు చేరుతుండటంతో మండలంలోని కన్నాయిగూడెం, గుండుగూడెం, చింతరేగుపల్లి, ప్రతిపాక 35 అడుగుల కి రోడ్డుకి రెండు వైపులా గోదావరి వరద వచ్చి రైతుల పొలాలు నిండా ముంచి ఉండుటవలన మిర్చి, పొగాకు, మినుములు, నువ్వులు తదితర పంటలు ఎప్పుడు వేయాలో వ్యవసాయం సాగు చేసేదే లా ఇప్పుడు బ్రతుకు ఎట్లా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గోదావరి శబరి పొంగి పొరలి మొత్తం గ్రామాలు పంట పొలాలు మునిగి, ఏ దారి లేక రైతులు ప్రజలు చాలా బాధపడుతున్నారనీ చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్టా రామారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పోలవరం పేరుతో ఇంటి ప్యాకేజీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూమికి భూమి ఇళ్ల స్థలాలు ఇంతవరకు ఇవ్వలేదని, ప్రభుత్వం వెంటనే ప్యాకేజీ ,ఆర్ అండ్ ఆర్ ఇస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళుటకు మేము సిద్ధంగా ఉన్నామనీ నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారన్నారు . రాష్ట్రం కేంద్రం ప్రభుత్వాలు తక్షణమే చర్య తీసుకొని న్యాయం చేయాలని పిసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ పెద్దలు, ప్రజలు రైతులు కోరుతున్నారు.

గాదెలవలసలో సుపోషిత్ భారత్ సక్షం



విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పెదంకలాం సెక్టార్ పరిధిలో గాదెలవలస గ్రామంలో సుపోషిత్ భారత్ సక్షం భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలిజిపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.రాజ్యలక్ష్మి పాల్గొని కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు.సూపర్వైజర్ వై.రేవతి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు,తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-బెలగాం : మహిళల ఆరోగ్యం పరిరక్షణకు కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ఎంతో దోహదపడుతుందని పార్వతీపురం మండలం బందలుప్పి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రమ్య సాయి అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు పీహెచ్సి పరిధి సచివాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ రోజు బందలుప్పిలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం పోషకాహార ఆవశ్యకత గురించి వివరించడం కుటుంబాల్ని స్వశక్తిగా బలోపేతం చేయటం కోసం తల్లి బిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యం క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్లను గుర్తించి తగు పరీక్షలు నిర్వహిస్తామని మహిళలకు వివిధ రకాల, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించుతామని, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు, రక్తహీనత తక్కువగా ఉన్నవారికి పోషకాహార ఆవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్ ఇచ్చి తగు సూచనలు చేశారు ఈ శిబిరంలో దీర్ఘవ్యాధులతో బాధపడుతున్న వారికి తగు వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు ఇవ్వడం జరిగిందని వారన్నారు అదే విధంగా నిర్ధారణ పరీక్షలు, నిక్షయ్ మిత్రల నమోదు, సికిల్ అనీమియా పరీక్షలు నిర్వహిస్తామని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గొట్టాపు వెంకట్ నాయుడు, ప్రమీలమ్మ, ప్రతాప్, సూపర్వైజర్లు శ్రీరాములునాయుడు నాగమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎటపాక : నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దుర్గాప్రసాద్

ఆధ్వర్యంలో స్వస్తి నారి సశక్త పరివార అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా నెల్లిపాక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించి మహిళలు గర్భిణీలో బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డా. శ్రీదేవి గైనకాలజిస్ట్, బిజెపి మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యంపై పలు సూచనలు ఇచ్చారు. మహిళలకు ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలతో ఆ కుటుంబం బలమైనదిగా ఎదుగుతుంది అన్నారు. గర్భిణీలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దుర్గాప్రసాద్, కంటి వెలుగు పార్వతి (హెచ్‌వీ) సత్యవాణి, (ఎంఎల్‌హెచ్‌పి)ల, ఏఎన్ఎంలు హెల్త్ అసిటెంట్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నూతన కౌలు చట్టం తీసుకురావాలి

విశాలాంధ్ర-బలిజిపేట : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు వెంటనే కౌలు రైతులకు ఇవ్వాలని సెప్టెంబర్ 22న చలో అసెంబ్లీ విజయవాడ రైతుల రావాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆవు సాంబమూర్తి, రెడ్డి రమణమూర్తి కరపత్రం ప్రచారం ఈరోజు సెప్టెంబర్ 20వ తేదీన అంపావలి కరపత్రం విడుదల చేసి గ్రామంలో రైతులతో మాట్లాడిన ఏపీ కౌలు రైతు సంఘం పార్వతీపురం మండలం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి మాట్లాడుతూ నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది, పాత చట్టం దుర్మార్గమైనదని,ఆ లోపాలను సవరిస్తామని,తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. దానితోపాటు ముసాయిదా చట్టాన్ని ప్రజల ముందు పెట్టి పలు ప్రాంతాలలో రైతు, కౌలు రైతు,సంఘాల ప్రతినిధులు అధికారులతో అభిప్రాయ సేకరణ కోసం సమావేశాలు, సదస్సులు నిర్వహించింది, పాత చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించారు ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటిన ముసాయిదా చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి ఇంతవరకు ఆమోదించలేదు కౌలు రైతు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాత ప్రభుత్వాలు అడుగుజాడల్లోనే నూతన ప్రభుత్వం నడుస్తుందని భూస్వాములకి భూ యజమానులకి టిడిపి కూటమి లొంగిపోయిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి, కాబట్టి ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించినట్లు వెనువెంటనే ఈ ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అయినా ముసాయిదాపై చర్చించి ఆమోదించి కొత్త చట్టం తీసుకురావాలని, రాష్ట్రంలో ఎక్కువగా వ్యవసాయం సాగు చేస్తున్నది కౌలు రైతులు అని వీరంతా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు వీరికి అందటం లేదని కష్టకాలంలో వీరు నష్టాలు పాలవుతున్నారని,ప్రభుత్వం వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, యజమానులకు లాభం చేకూర్చే పాత చట్టాన్ని రద్దుచేసి నూతన కౌలు రైతు చట్టాన్ని అమలు చేయాలని, పై సమస్యల సాధనకై ఈనెల 22న జరుగు చలో అసెంబ్లీ విజయవాడ కార్యక్రమాన్ని కౌలు రైతులంతా జయప్రదం చేయాలని బలిజిపేట మండలం అంపావల్లి లో కరపత్రం విడుదల చేశారు. మండలంలో అర్హులైన కౌలు రైతులందరికీ జిల్లా కలెక్టర్ ప్రకటించినట్లు కౌలు కార్డులు వెంటనే పాత వాళ్లకు రెవెన్యూ వాళ్ళు చేసి కొత్త కార్డులు ఇవ్వాలని ఆవు సాంబమూర్తి కోరారు.

మంత్రి సంధ్యారాణి ఇంటి ముట్టడికి గిరిజన నిరుద్యోగుల యత్నం

- అడ్డుకున్న పోలీసులు...
- నిరసన తెలిపిన నిరుద్యోగులు

విశాలాంధ్ర-సాలూరు: సాలూరు పట్టణంలో గిరిజనసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇంటి ముట్టడికి గిరిజన నిరుద్యోగ సంఘం,ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ సాధన సమితి నాయకులు శనివారం విఫలయత్నం చేశారు.పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన నిరుద్యోగులు ఇంటి ముట్టడికి ప్రయత్నం చేయగా రూరల్ సిఐ రామకృష్ణ, పట్టణ సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ముట్టడిని అడ్డుకున్నారు. దీనితో గిరిజన నిరుద్యోగులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మెగా డిఎస్సీలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని,తమకు న్యాయం చేయాలని కోరుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన నిరుద్యోగులు శనివారం సాలూరులో మంత్రి సంధ్యారాణి ఇంటి ముట్టడికి ప్రయత్నించారు.ఈ విషయాన్ని ముందుగానే తెలుసుకున్న పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లే దారులను బారికేడ్లతో మూసివేసి పహారా ఉన్నారు.దీనితో మంత్రి ఇంటిని గిరిజన నిరుద్యోగులు చేరుకోలేకపోయారు. మార్గమధ్యంలో విలేఖరుల తో మాట్లాడారు.జిఓ నంబర్ 3ని పునరుద్దరించి ఆదివాసీలకు స్పెషల్ డిఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.వందశాతం పోస్టులను స్థానిక ఆదివాసీలకే కేటాయించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత హక్కులు,చట్టాలు కాలరాయబడుతున్నా కాపాడలేని గిరిజనశాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని న్యాయం చేసేవరకు పోరాడతామని వెల్లడించారు. విలేఖరుల తో మాట్లాడుతున్న విషయం తెలుసుకున్న రూరల్ సిఐ రామకృష్ణ తమ సిబ్బందితో వచ్చి నిరుద్యోగులతో మాట్లాడారు. మంత్రి ఇంటివద్ద లేరన్న విషయం తెలిసి సాలూరు ఎందుకు వచ్చారని నిరుద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిరసన తెలిపేందుకు రావడం సరికాదని వారించారు.కనీసం మీ చేతిలో వినతిపత్రం కూడా లేదని మరెందుకు వచ్చారో చెప్పాలన్నారు.వినతిపత్రం ఉన్నట్లయితే దగ్గరుండి మంత్రి కార్యాలయానికి తీసుకువెళ్తానని చెప్పారు.గిరిజన నిరుద్యోగులు అయిన రాజు, ప్రశాంత్, సిహెచ్ రావు, భానులు మాట్లాడుతూ ఇప్పటికే వందలాది వినతిపత్రాలు అందించామని వాటివలన తమకు మేలు చేకూరలేదన్నారు.శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు వచ్చిన గిరిజన నిరుద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేశారని, ముందు వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.తామెవరినీ అరెస్ట్ చేయలేదని సిఐ రామకృష్ణ తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.గిరిజన నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ఏ,బీ,సీ ప్రకారం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ పోలీసులు బలవంతంగా నిర్బంధిస్తున్నారన్నారు.మంత్రి ఇంటికి తమని వెళ్ళకుండా అడ్డుగోగలరేమో కానీ రాజకీయ నాయకులు తమ గ్రామాలకు వచ్చినప్పుడు నిలదీస్తామన్నారు. గ్రామాలలో ప్రజలకు చైతన్యం కలిగించి ప్రభుత్వం గిరిజనులకు చేసిన మోసాన్ని తెలియజేస్తామన్నారు. ఇదిలాఉండగా పోలీసులు వినతిపత్రం రాసి ఇవ్వడంటూ కొంతదూరం నడుచుకుంటూ వెళ్ళాక బలవంతంగా వారిని పోలీసు జీపు ఎక్కించి తీసుకువెళ్ళారు.

ఆదివాసీ నిరుద్యోగుల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

ఏపీ ఆదివాసీ జేఏసీ, భారత్ ఆదివాసీ పార్టీ ఖండన

విశాలాంధ్ర-దేవీపట్నం : ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని కోరుతూ గిరిజన మంత్రి క్యాంఫ్ ఆఫీస్ ముట్టడికి వెళ్లిన ఆదివాసీ నిరుద్యోగ యువతను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించిన ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షులు తెల్లం శేఖర్ ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఈ రోజు సాలూరు లో గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి ఇంటి ముట్టడి కార్యక్రమాన్నికి మన్యంలోని 5 ఐటీడీఏల నుండి ఆదివాసీ నిరుద్యోగులు వెళ్లి 2025 మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయటంతో షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగింది.కావున షెడ్యూల్డ్ ప్రాంత నిరుద్యోగులకు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి తక్షణమే ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ఆదివాసీ నిరుద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏపీ ఆదివాసీ జేఏసీ, భారత్ ఆదివాసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏపీ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతోనే భర్తీ చేసేందుకు జీఓ. నెంబర్ 3 పునరుద్ధరిస్తామని హామి ఇచ్చారు.కానీ నేటికీ జీఓ నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ జీఓ గాని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం గాని తీసుకు రాలేదు.మరియు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించలేదన్నారు. ఇప్పటికైన ఏపీ సీఎం ఎన్నికల ముందు ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ,100 శాతం రిజర్వేషన్ అమలుపై వర్క్ షాపు విషయం పై స్పష్టత ఇచ్చి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పశువులు మేకలకు సోకే వ్యాధులకు టీకాలు

విశాలాంధ్ర-అనంతగిరి : పశువులు మేకలకు సోకే గాలికుంటు వ్యాధి జబ్బ వ్యాపు డెక్క జడుపు వంటి వ్యాధులకు నిర్మూలించేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈనెల 15 నుండి అక్టోబర్ నెల 25వ తేదీ వరకు జరిగే ఈ పశు వైద్య శిబిరాలలో భాగంగా కాశీపట్నం పశువైద్య అధికారి డాక్టర్ సాగర గణేశ్వరరావు ఆదేశాల మేరకు అనంతగిరి పశు వైద్య శాఖ సిబ్బంది ఎస్ ఏ శ్రీనివాసరావు శనివారం మండలంలోని అనంతగిరి పంచాయతీ పరిధి రాజుపాక గ్రామంలో మూగజీవులకు టీకాలు వేశారు. 70 పశువులు. 30 మేక్కలు. 7 గేదెలకు ఒక పెంపుడు కుక్కకు గ్రామస్తులు సహకారంతో టీకలను వేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుపాకలు గ్రామానికి దూరంలో ఉంచుకోవలని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేయాలని పశువు మేకలకు ఎటువంటి వ్యాధులు సోకిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సలహా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జె. సింహాద్రి జె.కుమార్ డి.లక్ష్మణ డి.సన్యాసి జె.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కోనేరు చెక్ పోస్ట్‌ను సిఐ పరిశీలన

విశాలాంధ్ర-కొమరాద : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం కూనేరు చెక్ పోస్ట్ శనివారం పార్వతీపురం రూరల్ సిఐ రంగనాథం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీఐ మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం నుంచి ఎటు వంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా మన పోలీస్ సిబ్బంది కోనేరు చెక్ పోస్ట్‌లో 24 గంటలపాటు తనిఖీలు నిర్వహిస్తామని అలాగే అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా మద్యం నాటుసారా గుట్కా గంజాయ్ వంటి మత్తు పదార్థాలు అక్రంగా రవాణా చేసినట్లయితే ఎంతటి వరకైనా చట్టపరమైన చర్యలు తప్పు అని ఆయన అన్నారు. ఈ పరిశీలనలో ఎస్సై కే నీలకంఠం తిరుపతిరావు చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు : ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : పశువులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ హెచ్చరించారు. శనివారం కొర్రాయి గ్రామ వద్ద నాలుగు వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న పశువులను గుర్తించి పట్టుకున్నారు. 114 పశువులను పట్టుకున్న ఐటిడిఏ అధికారిని శ్రీపూజ దుంబ్రిగుడ తాసిల్దార్, ఎస్ఐకి పశువులను అప్పగించారు. పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పిఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వరరావు, తాసిల్దార్ త్రివేణి, ఎస్సై పాపి నాయుడు, ట్రైకర్ సహాయకులు సీతారాం, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపు జాతను జయప్రదం చేయండి

- అరణ్య గర్జనకు ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలిరావాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : హైడ్రో పవర్ ప్రాజెక్టుల రద్దుకోరుతూ 22 నుండి26 వరకు జీపు జాత 27న హుకుంపేట మండలం మజ్జి వలసలో ముగింపు సభ, 7 రోజులు, 9 మండలాలు, 400 కిలోమీటర్లు, సాగనుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, గొల్లూరి రాంబాబు తో కలిసి జీపు జాత రూట్ మ్యాప్ కరపత్రాలను చింతపల్లిలో శనివారం ఆయన విడుదల చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులు కేవలం ఒక సమాజ హక్కులు మాత్రమే కావు. అవి భారత రాజ్యాంగం యొక్క అత్మ. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో ఆదివాసీ హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నాయని మండిపడ్డారు, దీనిపై ఈనెల 22న పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం దుప్పిలవాడ పంచాయతీ బూసి కొండ గ్రామంలో జీపు జాతను ప్రారంభిస్తారని, ముగింపు సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఆదివాసీలకు అడవులు, భూములు, నీటి వనరులపై రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టుల కోసం ఆదివాసీ హక్కులకు వ్యతిరేకంగా జి.ఓ నెం 51 జారీచేసిందనీ, చిట్టంవలస (900 మెగావాట్స్), పెదకోట (2400 మెగావాట్స్), గుజ్జలి (2400 మెగావాట్స్), ఎర్రవరం (1800 మెగావాట్స్), సీలేరు (900మెగావాట్స్) తదితర ప్రాంతాల్లో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తే గిరిజనుల జీవనోపాధి నాశనమవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి, కొయ్యూరు, జి.కెవీధి, హుకుంపేట, అరకువ్యాలీ, అనంతగిరి తదితర మండలాల్లో సుమారు 9వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలకు సుమారు 10వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూములను మోడీ, చంద్రబాబు ప్రభుత్వం కేటాయించిందన్నారు. 250 గ్రామాలలో 50 వేల మంది ఆదివాసీ ప్రజానీకంతో పాటు కాఫీ, మిరియాలు మొదలగు అటవీ, వ్యవసాయ ఉత్పత్తులన్నీ జల సమాధి కాబోతోందన్నారు. రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఏజెన్సీ ప్రాంత అడవుల్లో సరిహద్దు సర్వే దిమ్మలు వేయాలని, డ్రోన్ల ద్వారా గస్తీ చేయాలని నవయుగ కంపెనీకి అనుమతిచ్చారని,. రైతుల పట్టాభూములలో కూడా సర్వే చేసి దిమ్మలు వేశారనీ, పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేస్తూ గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అడవులు, నదులు భవిష్యత్తు తరాలకు అవసరం. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడడం మనందరి బాధ్యతనీ, టి.ఎ.సి మరియు గ్రామసభ ఆమోదం లేకుండా నవయుగ, అదానీ, షిరిడిసాయి మొదలగు కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వారి అనుయాయులతో ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసులకు అటవీభూమిపై వ్యక్తిగత, సామూహిక హక్కులున్నాయని, ఈ హక్కులను గుర్తించకుండా హైడ్రోపవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు ప్రభుత్వం పూనుకోవడం ఆదివాసీ చట్టాలను హరించడమేనని అన్నారు. 1/70 చట్టానికి తూట్లు పొడవడమే అన్నారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని, జి.ఓ నెం.3కి ప్రత్యామ్నాయ జి.ఓ తెస్తామని, ఆదివాసీలకు 100శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ ఇస్తానని లక్షలాది మంది ప్రజల ముందు అరకు ఎన్నికల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ 16 నెలలైనా నేటికి అమలు కాకపోవడం ఈ ప్రాంత ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న సవతి ప్రేమకు నిదర్శనం అన్నారు. మరోపక్క మెగా డిఎస్సీ ఆదివాసీలకు దగా డిఎస్సీగా మారిందన్నారు. ఏజెన్సీలో వున్న 5వేల టీచర్ పోస్టులు గిరిజనేతరులకు కేటాయించి ఆదివాసీ యువతకు కూటమి ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. తక్షణమే ప్రభుత్వం నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ ఉత్తర్వులు జారీచేసి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి యువత ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. పివిటిజి ఆదివాసీలకు ఇళ్ల బిల్లు బకాయి సొమ్ము చెల్లించాలన్నారు. పిఎం జన్మన్ పథకంలో గృహాల నిర్మాణానికి ఖర్చు చేసిన సొమ్ము సుమారు 15 కోట్లు లబ్దిదారులకు ప్రభుత్వం బకాయి పడిందన్నారు. ఈ పథకంలో 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలకు అరకొర నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. 10 లక్షల రూపాయలకు ఇళ్ల యూనిట్ కాస్ట్ పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. బకాయి సొమ్ము లబ్ధిదారులకు చెల్లించాలనీ,. పోడు భూములకు పట్టాలివ్వాలన్నారు. సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసీలను ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందన్నారు. మరోపక్క అడ్డదారుల్లో కార్పొరేట్, ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో ప్రాజెక్టు పేరుతో వేలాది ఎకరాలు మోడీ, చంద్రబాబు అప్పగించారనీ, అడుగడుగునా రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని కార్పొరేట్ కంపెనీల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధిక్కరిస్తున్నాయన్నారు. ఆదివాసీలను జలసమాధి చేయొద్దని సెప్టెంబర్ 27న మజ్జివలసలో జరిగే అరణ్య గర్జన సభకు ఆదివాసీ ప్రజలు గొంతు వెలుగెత్తి చాటి హైడ్రో జలసమాధిని అడ్డుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

స్థానిక రంగా సెంటర్ వద్ద 32వ శరన్నవరాత్రి వార్షికోత్సవం

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 22 నుండి అక్టోబర్ రెండు వరకు చింతపల్లిలో స్థానిక రంగా సెంటర్ వద్ద నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన 32 ఏళ్లుగా ప్రతి దసరాకు నిర్వహిస్తున్న ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఆ తల్లి ఆశీస్సులు పొందే మహద్భాగ్యం లభిస్తుందని ఉత్సవ కమిటీ ఆ ప్రకటనలో పేర్కొంది.

క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్స్ విజయవంతంగా నిర్వహించాం: ఎంఈఓ

విశాలాంధ్ర-అడ్డతీగల : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లవరం, రాయపల్లి, ఆశ్రమ ఉన్నత పాఠశాల డి.భీమవరం కేంద్రాల ఆధ్వర్యంలో క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్స్ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలు మధ్యాహ్నం 1.00 గంటలనుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగాయి. అడ్డతీగలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ కాంప్లెక్స్ జరిగిన మీటింగ్‌లో మొత్తం 285 మంది ఉపాధ్యాయులలో 276 మంది హాజరై, శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ నైపుణ్యాల అభివృద్ధి, విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యబోధన, అలాగే దీక్ష యాప్ ద్వారా వివిధ కోర్సులను పూర్తి చేసే విధానంపై అవగాహన కల్పించడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, శాంతిమతి, ఎం.ఆనందబాబు, పి.మంగరాజు, ఆశీర్వాదం, రాంబాబు, కే.చిన్నారావు, సత్తిరెడ్డి, రమణ సిఆర్పి, సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇక పాఠశాలలకు 22 సెప్టెంబర్ 2025 నుండి అక్టోబర్ 2, 2025 వరకు దసరా సెలవులు ప్రకటించినట్లు అధికారులు వెల్లడించారు.

మా గ్రామాలను గొలుగొండ మండలంలో విలీనం చేయాలి

కొయ్యూరు మండల వాసులు వినతి

విశాలాంధ్ర-కొయ్యూరు : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన కంఠారం, బాలారం గ్రామాలను అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో విలీనం చేయాలని కోరుతూ, గ్రామస్థులు శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ 1886 పూర్వం నుండి తాము గొలుగొండ తాలుకాలోనే ఉండేవారమన్నారు. అప్పటి పాలకులు మా వినతిని మన్నించి పాలనా సౌలభ్యం కొరకు మా గ్రామాన్ని 1959లో నర్సీపట్నం తాలుకాలో చేర్చారన్నారు. తర్వాత వచ్చిన పాలకుల యొక్క అవగాహనారాహిత్యం, మా పెద్దల నిర్లక్షరాస్యత వలన మమ్మల్ని 1979లో చింతపల్లి తాలుకాలో చేర్చారని, అనంతరం 1985లో మండల విభజన ప్రక్రియలో భాగంగా కొయ్యూరు మండలంలో విలీనం చేశారని చెప్పారు. అప్పటి నుండి మేము జిల్లా కేంద్రంలో పనుల కొరకు అనేక వ్యయప్రయాసాలకు గురి కావల్సి వస్తుందని వాపోయారు. మా గ్రామాల నుండి కొయ్యూరు మండలానికి వెళ్లాలంటే, గొలుగొండ మండలం మీదుగా సుమారు 39 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని, మా గ్రామమాలు గొలుగొండ మండల సరిహద్దులో మండల కేంద్రానికి కేవలం 13కిలోమీటర్లు, నర్సీ పట్టణానికి 29 కిలోమీటర్లు దూరంలో అందుబాటులో ఉన్నందున సకాలంలో అవసరాలు తీరే అవకాశం ఉందని అధికారులకు వివరించారు. అలాగే జిల్లా కేంద్రమైన అనకాపల్లి కేవలం 69కిలో మీటర్లు మాత్రమేనని, ప్రస్తుతం పాడేరు జిల్లా కేంద్రంగా 125కిలో మీటర్లు దూరంలో ఉండటం వలన ప్రభుత్వ కార్యా లయాలలో పనులకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. అదేవిధంగా కొయ్యూరు మండలం ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలను సమీపంలో నాతవరం మండలంలో విలీనం చేయాలని ఆడాకుల, ఆర్. కొత్తూరు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై సూర్యచంద్ర మాట్లాడుతూ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మాజీ జెడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, మాజీ వైస్ ఎంపిపి కూనిశెట్టి చినతాతయ్య, మంత్రి ప్రగడ రమణమూర్తి, సుర్ల రమణ, రొంగల గోవిందు పాల్గొన్నారు.

కార్మికులు సమస్యలు కోసం సీఐటీయూ ధర్నా

విశాలాంధ్ర-మోతుగూడెం : మోతుగూడెం ఏపి జెన్ కో సంస్థ నందు పనిచేస్తున్న సుమారుగా 120 మంది కాంట్రాక్టు కార్మికులుని పర్మినెంట్ చేయాలనీ, నెలకి 46000 వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఇచ్చిన విధంగా, కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కూడా అమల పరచాలని, మరియు అన్లిమిటెడ్ మెడికల్ పాలసీని అమలపరిచి, హెల్త్ కార్డు ఇవ్వాలని డిమేండ్ చేసారు. యాజమాన్యం స్పందించి న్యాయమైన కోరికలు తీర్చకపోతే ఆందోళన చేయుటకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు చింతా రాంబాబు, రీజనల్ కోశాధికారి బీవీ రమణ, కాంట్రాక్ట్ కార్మికులు న్యాసిరావు, ప్రేమ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

బూర్జ క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్‌ను సందర్శించిన డీఈవో

విశాలాంధ్ర-సీతానగరం : మండలం బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్‌ను జిల్లా విద్యా శాఖధికారి రాజ్ కుమార్ శనివారం సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థుల ప్రోగ్రెస్,విద్యాశక్తి కార్యక్రమం, క్లస్టర్అటెండెన్స్, ఎఫ్ఎ1 మార్కులు నమోదు మొదలగు అంశాలపై ఆరాతీశారు. విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలని కోరారు. ఈకార్యక్రమంలో బూర్జ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సాంబశివ రావు,మరిపివలస ప్రధానోపాధ్యాయురాలు జి విజయలక్ష్మి, నిడగళ్ళు ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలి

మండల ఇంజినీరింగ్ అధికార్లకు అర్‌డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరావు అదేశాలు

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో అర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపడుతున్న పలు రక్షిత మంచినీటి పథకాల నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేసి ఆయా పంచాయితీల్లో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అల్లూరి జిల్లా అర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ బి వి నాగేశ్వరావు, డిఈ ఈ కరుణా మండల ఇంజినీరింగ్ అధికారి సాయి కృష్ణ ఇతర సిబ్బందికి ఆదేశించారు. కొయ్యూరు మండలం సింగవరం లో 23లక్షలు, రాజేంద్రపాలెం లో 31.10 లతో నిర్మిస్తున్న మంచినీటి పథకం తో పాటు ఆడాకులలో రూ .28.70 లక్షలతో నిర్మాణాలు చేపడుతున్న వాటర్ స్కీమ్ లతో జరుగుతున్న వివిధ దశల్లో ఉన్న పనులను వారు సందర్శించారు. పనులను తనిఖీ చేసి అనంతరం వాటిని త్వరితంగా పూర్తి చేయాలను మండల ఇంజినీరింగ్ అధికార్లు కు కాంట్రాక్టర్ కు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా పంచాయితీల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఈ ఈ నాగేశ్వరావు, డిఈఈ కరుణా తెలియజేసినట్లు జె ఈ ఈ సాయికృష్ణ తెలిపారు.

గ్రామాల్లో రెవిన్యూ కోర్టులు నిర్వహించండి : కలెక్టర్ డా. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : గ్రామ రెవెన్యూ కోర్టులు నిర్వహించి ఆయా గ్రామాలలోనే రెవెన్యూ కేసులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశించారు. పిటిషనర్లను కార్యాలయానికి పిలిపించకుండా వారి వద్దకేవెళ్లి న్యాయాన్ని అందించాలన్నారు. గ్రామ రెవిన్యూ కోర్టులు నిర్వహించడం ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం సబ్ కలెక్టర్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ డివిజనల్ రెవెన్యూ కోర్టులలో ఉన్న కేసులను కేసు నమోదైన 3 నెలల్లోగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టర్ రెవిన్యూ కేసులను సమీక్షిస్తూ కేసులను గ్రామాల వారిగా గుర్తించి ముందస్తుగా ఇరు వర్గాలకు నోటీసులు ఇచ్చి ఆయా గ్రామాల్లోనే కోర్టులను నిర్వహించి అక్కడి అక్కడే తీర్పును వెలువరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ రెవిన్యూ కోర్టులు నిర్వహించడానికి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకొని ఒక నిర్దిష్ట ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కూడా ఈరెవెన్యూ కోర్టులలో పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లాలో రెండు డివిజన్‌లలో సుమారు 120 కేసులు సబ్ కలెక్టర్లు దగ్గర నమోదై ఉన్నాయని వాటినన్నిటినీ 3 నెలలలోగా పరిష్కరించాలని నిర్దేశించారు. ఈటెలికాన్ఫరెన్స్‌లో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్‌లు పాల్గొన్నారు.

లోతుగెడ్డ-రాళ్లగెడ్డ-కొత్తూరు వరకు రహదారికి మరమ్మతులు చేపట్టండి

- మరమ్మత్తుల పాలైన రహదారికి మోక్షం కల్పించండి

- స్పందన కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓకు బలపం సర్పంచ్ వినతిపత్రం

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని లోతుగెడ్డ గ్రామ సమీప వంతెన నుంచి రాళ్లగెడ్డ కొత్తూరు వరకు గల ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురి కావడంతో ఆ రహదారి గుండా రాకపోకలు సాగించే 3 పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. ఈ విషయమై అల్లూరి జిల్లా పాడేరు లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో రహదారి సమస్యపై పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని శ్రీపూజకు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీలో 33 గ్రామాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఆ పంచాయతీని అనుకొని మరో రెండు పంచాయతీల గ్రామాల ప్రజలు, అదేవిధంగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కొన్ని గ్రామాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. అటువంటి ఈ రహదారి ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల కారణంగా మరమ్మత్తులకు గురై గుంతల మయంగా తయారయింది అన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో నేడు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి స్పందన కార్యక్రమంలో లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని త్వరగా ఈ రహదారిని తారు రోడ్డుగా నిర్మాణం పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమెను కోరినట్లు ఆయన తెలిపారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు బచ్చులి మచ్చమ్మ, వైకాపా నాయకుడు బచ్చులి బాబురావు, పంచాయతీ ప్రజలతో కలసి వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ప్రతిభ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగంపేట ప్రతిభ కళాశాల, పాఠశాల విద్యార్థులకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పి ఉషారాణి శనివారం నాడు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలోను, పరిసరాలలోస్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంను శనివారం నిర్వహించారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్రకార్యక్రమం ప్రారంభించి, ప్రతినెల మూడవ శనివారంస్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లు, కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా నీటి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, మొక్కలను నాటి వాటిని చక్కగా నిర్వహించారు. చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.

పార్వతీపురం: మొక్కలే మనకు ప్రాణదాతలని జిల్లా కలెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛఆంధ్రా

స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణ లో జిల్లా కలెక్టర్ ఎస్.ప్రభాకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతాన్ని పెంచడానికి సంజీవనిలా పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ప్రజలు ఇంట్లో, కార్యాలయాల్లో మొక్కలు పెంచుకోవచ్చని, ఇది ఆరోగ్యానికి కూడా మంచిదని సూచించారు. మొక్కల పెంపకంలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి యువత ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొమరాడ : మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలు పరిశు

భ్రంగా ఉంచుకోవాలని శనివారం మండలంలో సివిని విక్రంపురం అర్థం గంగిరేగివలస పలు గ్రామపంచాయతీలో స్వేచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర భాగంగా కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన్యం జిల్లా ఉన్నంత అధికారులు ఆదేశాల ప్రకారం నెలలో మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తామని మన గ్రామాలు బాగుండాలంటే పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి గ్రామాలు ఎటువంటి చెత్తాచెదారం ఉండకుండా గ్రామాలు బాగుండాలంటే పారిశుద్ధ్య కార్మికుల కీలక ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ద్వారపురెడ్డి సురేష్ గంగిరెవలస ఎంపీటీసీ సభ్యులు గంటవెంకట్ నాయుడు డిప్యూటీ ఎంపీడీవో ఎం రాధాకృష్ణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనంతగిరి : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా

మండలంలోని కాశీపట్నం పశువైద్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం స్థానిక పశువైద్య అధికారి సాగరి గణేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది పరిశుభ్రత పనులు చేపట్టారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ గనేశ్వరరావు మాట్లాడుతూ గ్రామం చుట్టుప్రక్కల పరిసరాలలో ఎంత పరిశుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యంగా ప్రజలు మెలుగుతారని అంతే కాకుండా మొక్కలు నాటి గ్రామం అంతా పచ్చదన తోరణాలవలె ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని. అలాగే పశు సంవర్ధక పర్యావరణాన్ని కాప్పుదుతూ మూగా జీవాలు మరణాలు తగ్గించేందుకు కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర హరితాంధ్రప్రదేశ్ లో విద్యార్థులు భాగస్వామ్యం అయ్యి ప్రజల్ని పారిశుద్ధ్యం పై మరింత అవగాహన కల్పించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం కుమారస్వామి సూచించారు. శుక్రవారం ఉదయం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులుతో స్వచ్ఛత పరిశుభ్రత పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు అలాగే పరిసరాలను పరి శుభ్రం చేసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులంతా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర వడ్డిగూడెం పంచాయతీలోనిబీసీ కాలనీ గ్రామంలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చింతూరు శుభం నొక్వాల్ పాల్గొని. గ్రామంలో డ్రైనేజీ సమస్యలను రోడ్డు సమస్యలను తెలుసుకునీ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గురించి ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో దోమలు అత్యధికంగా ప్రబలి ప్రజలు దోమ కాటుకు గురి అవుతారని, దోమల నివారణ చర్యలలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం మొక్కలు నాటడం జరిగినది మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ మండలంలో వరదలు వచ్చి తగ్గుతున్న సమయంలో పరిసరాలు శుభ్రముగా లేనిచో రోగాలు సంక్రమించే అవకాశం ఉన్నందున ముంపు గ్రామాలలో బ్లీచింగ్, క్లీనింగ్, క్లోరినేషన్, ఫాగ్గింగ్ చేపించుట జరిగిందని, హెల్త్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడి నరసమ్మ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి కారం లక్ష్మి మండల తహసిల్దార్ వై.సరస్వతి, జడ్పిటిసి వాళ్ళ

రంగారెడ్డి, ట్రైబల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జెఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రికల్ ఏఈ వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో

శనివారం ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర విజన్ ప్లాన్‌లో భాగంగా అడ్డతీగల స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శనివారం పరిశుభ్రతా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గవర్నమెంట్ పిలుపు మేరకు పర్యావరణం పరిరక్షణ, ఎలక్ట్రికల్ పరికరాలు రీసైక్లింగ్, ఆసుపత్రిలో ఉన్న వ్యర్థ పదార్థాల తొలగింపుపై కేంద్రీకరించి ఈ కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డా. వందా సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న దేవి (ఆయుర్వేద వైద్యులు), కౌన్సిలర్ నారే వాసు, హెడ్ సిస్టర్ నాగమణి, శానిటేషన్ సూపర్వైజర్ రమణ, సిబ్బంది దేవుడు, రాజేష్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తమ విభాగాల్లోని వ్యర్థాలను తొలగించి ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం కౌన్సిలర్ వాసు అందరితో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించి, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమై, ఆసుపత్రిలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

విశాలాంధ్ర
పేజి : 4
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 21, సెప్టెంబరు 2025

పిల్లలకు ఆధార్ తప్పనిసరి : జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : బడి పిల్లలకు ఆధార్ కార్డులు తప్పక కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. బడిఈడు పిల్లలను బడిలో తప్పక చేర్పించాలన్నారు. ఆధార్ కార్డులతో సమగ్ర నివేదికను అందజేయాలని సూచించారు. ఎఫ్-1 మార్కుల జాబిత పొందుపరచాలన్నారు. ఆదికర్మ యోగి ఆన్లైన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి తల్లికి వందనం వర్తించేలా ప్రణాళిక తయారు చేయాలని ఆయన ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు సుందర్రావు, గెన్ను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలకి పుస్తకాలు, పెద్దలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-అనంతగిరి : గుర్ల సర్పంచ్ కుమారుడు యువ నాయకుడు సమాజ సేవకుడు మాతృభూమి సేవా సంఘం సభ్యులు బొర్దల జగదీష్ పుట్టినరోజు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిలి పంచాయతీ బూరుగు గ్రామంలో పిల్లలకి పుస్తకాలు, పెనలు, పెన్సిలు, ఏ్రటజర్, షార్ప్నరు, పెద్దలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. జగదీష్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరవేదిక అధ్యక్షులు బిశెట్టి బాబ్జి ఉపాధ్యక్షులు పిడకల ప్రభాకర్ గారు ఇంటర్ నేషనల్ యునేటెడ్ అబ్దుల్ కలం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మమ్ముల తిరపతి రావు తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయుకులు తుమ్మగంటి రాంమోహన్, తట్రాజ్ రాజారావు మజ్జి శ్రీను గుర్ల గ్రామీణ వైద్యులు గౌరీనాయుడు, పల్లి వినోద్ ఎల్ఐసి నాయుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22న సీలేరు పంపు స్టోరేజ్ ప్రాజెక్టు వ్యతిరేకంగా జీపు ర్యాలీ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు పంపు స్టోరేజ్, హైడ్రా ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఈ నెల 22వ తారీఖున జీపు ర్యాలీ కార్యక్రమాన్ని జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయతీ, బూసి కొండ గ్రామం నుండి జీపు ర్యాలీ ప్రారంభమవుతున్నట్లు పంపు స్టోరేజ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ప్రభాస్ తెలిపారు. బూసికొండ గ్రామంలో నిర్వాసితులైన గ్రామాల ప్రజలతో ప్రభాస్ ఆధ్వర్యంలో జీపు ర్యాలీ కార్యాచరణపై అన్ని పార్టీల నాయకులతో నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జి బాబు మాట్లాడుతూ ఈ పంపు స్టోరేజ్ వలన నష్టపోతున్న నిర్వసితులందరూ ఈ జీపు ర్యాలీలో పాల్గొనాలని ఈ పంపు స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టు వలన గిరిజన గ్రామాలు దెబ్బతింటాయని కాబట్టి మనసుమందరం ఏకతాటిపై నిలబడి ఈ పంపు స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర, మార్కురాజ్, మనోజ్ కుమార్, బత్తుల సిద్ధార్థ మార్క్ పేసా కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఎన్ అర్జున్ రావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-మక్కువ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వర్ణ అంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఎంపీడీవో ఎన్ అర్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడం కాలుష్యాన్ని నియంత్రించవచ్చు కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా చైతన్య పరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ. సిడిపిఓ.. బి అనంతలక్ష్మి. ఐసిడి ఎస్ ఎస్ సూపర్వైజర్ రాజశ్రీ. హౌసింగ్ ఏఈ సింహాచలం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జోగారావు నాయుడు. ఉపాధి హామీ ఎన్ ఈశ్వరమ్మ ఏపిఎం వెలుగు జయ కుమార్ వివిధ శాఖల సుంచి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలతో విద్యను అభ్యసించాలి

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యార్థినీ, విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలు ఎంచుకొని విద్యను అభ్యసిస్తే రాణించని రంగం అంటూ లేదని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధస స్థానం డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఉన్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా చేరినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు "ఫ్రెషర్స్ డే ప్రోగ్రామ్". అదేవిధంగా "ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలు కలిగి ఉండి వాటి సాధన కొరకు కఠోర శ్రమ, పట్టుదల మరియు ఏకాగ్రతను కలిగి ఉండాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ సర్టిఫికేట్ చాలా విలువైందన్నారు భవిష్యత్తులో ఈ కోర్సుకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ప్రస్తుత రోజుల్లో పట్టణ ప్రాంత ప్రజలంతా సేంద్రియ ఉత్పత్తుల వైపు చూస్తున్నారన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేందుకు పోటీ పడుతున్నా రన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ కే బాల హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ డి వెంకటేష్‌బాబు పి జోగారావు, సందీప్ నాయక్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-హుకుంపేట : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెసా మండల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పి.శంకర్, జె వెంకటరావు అధ్య క్షతన శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు వెనక్కి తీసు కోవాలని, ప్రభుత్వం విడుదల చేసి న 51 జీఓ ను రద్దు చేయాలని వారు తీర్మానం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణా వ్యతిరేక పోరాట కమిటీ కో-కన్వీనర్, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల క్రిష్ణరావు మాట్లా డుతూ ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక హక్కు లు చట్టాలు ఉల్లంఘసలకు గురికా కుండా, వాటిని పటిష్టంగా అమలు చేసే బాధ్యత పెసా గ్రామసభలపై ఉందన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతం లో పెసా గ్రామసభల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏకపక్షంగా చేపట్టే కార్యక్రమాలన్నీ గిరిజన హక్కులు ,చట్టాలు ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. వాటిపై పెసా కమిటీలు ప్రత్యేక ద్రుష్టి సారించాల నీ ఆయన అన్నారు. మండలంలోని బూర్జ పంచాయితీ మజ్జివలసలో ఆదివాసుల ప్రత్యేక హక్కులు చట్టాలను తుంగలో తొక్కి పెసా గ్రామసభలను గౌరవించకుండా ఏక పక్షంగా, ప్రభుత్వం 51జీఓ జారీచే సిందన్నారు. ఆదివాసుల భూముల ను అప్పనంగా నవయుగ కంపెనీకి కట్టబెట్టాలని చూస్తుందన్నారు. వాటిని నిరసిస్తూ ప్రభావిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. అందుకు మండల పెసా పోరం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం ఎంపి డివో కార్యాలయం ఆవరణలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన 51 జీఓ ప్రతులను దగ్గదం చేశారు. నవయుగ కంపెనీకి దోచిపెట్టే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వీల్లేదని, అనుమతులు రద్దుచేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్ర మంలో ఎస్ కీర్తన, ఏం రామకృష్ణ, పి చిరంజీవి,. తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఐఐసి డైరెక్టర్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలం లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజుకి ఎపి ఇంఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించడంతో సొంత పంచాయితీ అయిన బదదనాంపల్లి పంచాయితీ ప్రజలు పెద్దిరాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన అన్నయ్య గొల్లపూడి సతీష్ మాట్లాడుతూ, రాజకీయ జీవితం ప్రారంభం నుండి టిడిపి నమ్ముకొని పార్టీకి ఎంతో సేవ చేసి ఉన్నారని, అలాగే గతంలో బదదనాంపల్లి పంచాయితీ సర్పంచ్‌గాను పనిచేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్యం హయాంలో పంచాయితీ, ఎంపీటీసీ ఎలక్షన్లో సత్తాచాటారని, బదనాంపల్లి పంచాయితీ నుండి భార్యను, రాజవొమ్మంగి పంచాయితీ నుండి అక్కను సర్పంచులుగా గెలిపించి, తను లబ్బర్తి ఎంపిటిసిగా గెలిచాడని, ఆయన గురువు శివాజీరాజు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పెద్దిరాజు మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించినందుకు ఎంతో ఆనందంగా ఉందని, పార్టీని నమ్ముకొని ఉన్న లోత లక్ష్మణరావు, ముప్పన డింబకేసవరావులకు ఇప్పటికే పదవులు వరించాయని ఆయన తెలిపారు. సన్మానం అనంతరం ప్రజలు ఆయనను ఊరేగింపుగా తిప్పారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల సత్తిబాబు, దాట్ల ప్రశాంత్ వర్మ,రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో నైట్ సర్వీసులు రద్దు

విశాలాంధ్ర-సీలేరు : ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సీలేరు మీదుగా నడిచే అన్ని నైట్ సర్వీసులు, నైట్ హాల్ట్ సర్వీసులు రద్దు చేయడం జరిగిందని ఆర్టీసి అధికారులు తెలిపారు. పగటి వేళ తిరిగే బస్సు సర్వీసులు యధావిధిగా తిరుగుతాయన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని కోరారు.

తెలుగు రాష్ట్రాల నాటక పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెద మేరంగి కూడలి సమీపంలో గల ఒక ప్రైవేట్ పాఠశాలలో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరుగు తెలుగు రాష్ట్రల నాటక పోటీలను విజయవంతం చేయాలని మేరంగి నాటక పరిషత్ అధ్యక్షులు రౌతు వాసుదేవరావు కోరారు. శనివారం అయన ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి మేరంగి యువరాజు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల చేతులమీదుగా పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మేరంగి నాటక పరిషత్ సహ అధ్యక్షులు వాన నారాయణరావు ఉపాధ్యక్షులు బలగ వెంకటరమణ ప్రధాన కార్యదర్శి రౌతు విజయ్‌కుమార్ కోశాధికారి రౌతు అజయ్‌కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మరడాన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా కృషి చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చు

బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి

విశాలాంధ్ర-చింతపల్లి : కలసి ఉంటే కలదు సుఖం అనే సూక్తిని అనుసరించి సమిష్టిగా కృషి చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చునని భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంతకుమారి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వాలు సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. కలసి ఉంటే కలదు సుఖం అనే సూక్తిని అనుసరించి తెలుగుదేశం, జనసేన పార్టీలతో కలిసి బిజెపి అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అభివృద్ధి, సంక్షేమాల విషయంలో సమిష్టిగా కృషి చేస్తున్నాయన్నారు. కేంద్రం నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. కోట్లాది రూపాయల నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి, తెలుగుదేశం, జనసేన నేతలు ఏ విధంగా సమిష్టిగా పనిచేస్తున్నారో క్రింది స్థాయిలోనూ ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

మన్యం జిల్లాలో దాగిఉన్న పర్యాటక ప్రదేశాలపై రీల్స్ తయారీ పోటీ

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రకృతి సోయగాలకు, సుందరమైన ప్రాంతాలకు, జలపాతాలకు మన్యం జిల్లా నెలవని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్న జలపాతాలు వ్యూ పాయింట్స్ ఇతర సుందర చారిత్రాత్మక ఆసక్తికర ప్రదేశాలపై 60 సెకండ్స్ నిడివి గల ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, కట్టడాలతో పాటు సుందరమైన ప్రాంతాలను వీడియోలను తీసి ఈనెల 30లోగా మన్యం పబ్లిసిటీఏజిమెయిల్ వెబ్ సైట్‌కి పంపాలని జిల్లా కలెక్టర్ కోరారు. పర్యాటక ప్రదేశాలను అద్భుతంగా, ప్రతీ ఫ్రేమ్ లోనూ పర్యాటక రంగం అభివృద్ధి చెందేలా, జిల్లా ప్రగతి ప్రస్ఫూటించేలా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పర్యాటక రంగ ప్రాంతాలు, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, దేవాలయాలతో పాటు జిల్లా చరిత్రపై చిత్రీకరించిన వీడియోలలో ఉత్తమ వీడియోలకు దసరా ఉత్సవాల సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3వేలు, తృతీయ బహుమతికి రూ. 2వేలు చొప్పున నగదును అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

శక్తి టీం ద్వారా విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం పార్వతీపురం ఓల్డ్ బస్టాండ్ కు సమీపంలో గల సెంట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సందర్శించి అందులో గల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని అపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఏఎస్ఐ లెంక శ్రీనివాస రావు(1154), మహిళా కానిస్టేబుల్ ఎస్. పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల కేంద్రంలోని సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ పుట్టినరోజు సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలతో రావాడ రామభద్రపురం ఉన్నత పాఠశాల నుండి 8, 9, 10 తరగతులకు చెందిన 47 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కసబరిచారు. గెలుపొందిస విజేతలకు కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కే ఏ ఎస్ కుమార్ వావిలపల్లి ధనుంజయనాయుడు నరిసిపిల్లి తిరుపతి సత్యసాయి భజన మండలి కన్వీనర్ కోలక నాగరాజు సత్య సాయి బాబా భక్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.